UNIVERSAL LIBRARY
OU_206163
UNIVERSAL LIBRARY

# సత్యాద్రౌపదిసంవాదము.

(గ్రంథకర్త్రి)

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారిచే

రచియింపఁబడినది



మొదటికూర్పు 1000 ప్రతులు.


చింతామణిముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె

రాజమహేంద్రవరము.

1926


కాపీరైటు రిజిష్టర్డు.]

[వెల అ. 0-2-0.

# విజ్ఞప్తి.

ఈ గ్రంథ మాఖ్యానరూపమగు గేయకవిత యతిప్రాసహీనము. విద్యాగంధము లేని స్త్రీలలో నీతిప్రబోధ మేమైన గలిగియున్నచో నది పూర్వకవులు వ్రాసిన గేయముల వలననే యని చెప్పనొప్పును. ధర్మములు, నీతులు పూర్వరాజేతిహాసములు, వ్రతకథలు, భక్తచరిత్రములు భగవల్లీలలు మున్నగునవి పెక్కులు మన తెలుగులో పాటలరూపముననే యున్నవి. పూర్వకవి విరచితములగు పాటలకెల్ల జనని ద్విపద. వ్యాకరణ బద్ధత లేక యతిప్రాసనియమములేక, పాడుటకు సులభముగా గణనియతినిమాత్రము పాటించి వ్యావహారికపు తెలుగులో పూర్వపుపాటలు వ్రాయబడినట్లు సీతలేఖ, లక్ష్మణునినవ్వు సంక్షేపరామాయణము, కుశలవయుద్ధము సానుపాట మున్నగునవి చూచినవారికి తెలియుచున్నది. నేనుకూడ నదే పద్ధతి ననుసరించి యీపాటను వ్రాసితిని. పండితులిందలి దోషముల క్షమియింప ప్రార్థన. ఆంధ్రసోదరీమణు లెల్లరీ పాటను నాదరించెదరుగాక.

ఇట్లు

రచయిత

# సత్యాద్రౌపదీసంవాదము.

(సంక్షేపరామాయణము వలెఁగాని
పాముపాటవలెఁగాని పాడవలెను.)

పావనకీర్తులు । పాండునందనులు
సిరిమీఱ రాజ్యంబు । సేయుచునుండ ౧
కడుకుత్సితుండైన । గాంధారికొడుకు
కనలేక యీసున । గడునీచబుద్ధి ౨
తనమిత్రులును దాను । తంత్రంబు చేసి
జూదానవంచించి । చూఱగొన్నట్టి ౩
ధరణిరాజ్యంబెల్ల । తనతండ్రిమగల
పాండవేయులకిచ్చి । పంపనావిధము ౪
దుర్యోధనుఁడు విని । దుఃఖంబుఁజెంది
తనతండ్రికడకేగి । తగనిట్లుపలికె ౫
అహితులౌ వారిని । విహితుల జేయ
పరరాచవారికి । ధర్మమైయొప్పు ౬
పాండవేయులకెగ్గు । పలుమాఱుచేసి
ఇపుడు మేల్సేయంగ । హితులమవుదుమె ౭

కాలసర్పంబును । కదుమనొక్కఁ జేసి
కందానవిడుచుట । గాదయూహింప ౮
పాండవేయుల విడ్చి । పాడిదప్పితివి
యుక్తవారి గెలువంగ । నెవరికిశక్యంబు ౯
కాపురుష నీవిపుడు । కోదనకుండ
మాగల పాండుల బాగె । మానధర్మసుతుని ౧౦
రావించి వేసియు । రాజేంద్రమానము
గాపాడునని చూచి । పంపుడమువి ౧౧
దానవారల బాధ । తెలుసును మనకు
నిర్వింతమున వింక । నిల మేలనచ్చు ౧౨
కామపుంజట్లని పల్కె । గంగరాజు మదిని
కొంతయోచన జేసి । కొడుకుతో బల్కె ౧౩
శంకించ నేటికి । శమునపూర్తిగాను
ఉక్రమార్గమున । కీర్తిలెపుచ్చు ౧౪
ధర్మబద్ధుండౌట । ధర్మాత్ముడౌట
అన్నకు బద్ధుడై । ద్రౌపది తమ్ములును ౧౫
అన్నయాజ్ఞ దాటి లేక । పని సేయరారు
భీతిల్లనలకోపు । భగునిభంగి ౧౬
వాంఛియున్యాయము । వద్దన్న లేక
సభలోన నాగ్రహిల్లె । సతిభంగి ౧౭
అని తండ్రిపలుకంగ । నాసుయోధనుడు
కటకటబడుచుతా । గనలుచు బలికె ౧౮

తండ్రినీవెఱుగవు । తగవారితలపు
నాపుత్రులేయంచు । నమ్మేడుమదిని ౧౯
నన్ను తమ్మునిజంపె । ననిలపుత్రుండు
సతిభంగి సమయాన । సమయంబుసేసె ౨౦
యుద్ధంబువారికి । నొప్పమియౌని
తిమపంతములువారి । తగనెట్లుచెల్లు ౨౧
ధర్మజుడొకవేళ । తగనోర్చియున్న
అనుజులేలాయుందు । గనిసేయకుండ ౨౨
గదగొనిభీముండు । కదనానసిలువ
పార్థుండు విలుగొని । బవరంబుజొరగ ౨౩
ఖడ్గాలుచేబూని । కవలలురాగ
ననినోర్వశక్యంబె । యవ్వీరవరుల ౨౪
బగిజూదమునగాక । యుద్ధరంగమున
వారినోడించుట । వట్టిదితండ్రి ౨౫
ధర్మజుడెంతటి । ధర్మాత్ముడైన
దాయద్యైనప్పుడు । దాయయేకాదె ౨౬
దాయలవెంపును । తగవంచకున్న
పంచవారికిసిరి । రాజిల్లునెట్లు ౨౭
కావున నాతండ్రి । కోదన్నసీవు
అంగీకరింపుమీ । యోడజూదంబు ౨౮
అటుసేయుమానిన । నయ్యారోనేను
అసువులబాయుదు । నశిసంబుమాని ౨౯

కోమరుండు యీరీతి । కోపించిపలుక
కడుభీతిజెందియూ । కౌరవప్రభుడు ౩౦
ధర్మజుగానిరాగ । తగసూతసుతుని
యంపెవారి పురికి । సతిశీఘ్రమునను ౩౧
ప్రాతికామిగియూ । పాండుపుత్రులను
తావచ్చినాపని । తగవిన్నవించె ౩౨
తండ్రిపనుపుమతో । దైవంబుపనుపు
దాటశక్యమెయంచు । ధర్మాత్మజుండు ౩౩
అనుజులతోగూడి । యతిపతోగూడ
నరుదెంచవేగమే । హస్తినాపురికి ౩౪
మరలజూదంబాడ । మణిమంటపమున
ధర్మజశకునులు । తగజేరిరంత ౩౫
అభిమతాక్షుండైన । యాసౌబలుండు
ధర్మజుగాంచియో । తాబల్కెనిట్లు ౩౬
ధనరాజ్యసంపద । తండ్రిమీకిచ్చె
వానిపందెముపెట్టి । పాడిగాదంక ౩౭
క్రొత్తపందెంబోడు । కోరిచెప్పెను
అపురూపపణమిది । యాలించుమిట్లు ౩౮
ఒడబడియీపందె । మోసినవారు
వల్కలంబులుగట్టి । వనములందుండు ౩౯
కాయలు ఫలములు । కందమూలములు
అతిరేకిగుడిచియో । యాశసంబుమాని ౪౦

బ్రహ్మచర్యవ్రతి । భాజనులగుచు
పదిరెండుయేడులు । వనములగడపి ౨౧
ఒకవర్షమజ్ఞాత । మొప్పుగాజేసి
ఏటికియజ్ఞాతాన । నెఱిగినక్లేశ ౨౨
మరల వనములకు । మరలంగవలెను
ఇదిపందెపువిధమని । దుర్నృపు బలికె ౨౩
మగిడిజూదంబాడి । మఱిపిల్వవచ్చి
మాయాజయగునోటు । మగిడిపోవంగ ౨౪
అనిపింపవమొప్పుకి । నాపెన్నసుతుడు
ఆటాట మొదలిడ । నాకౌరవులను ౨౫
నోడెను పందెంబు । నోడిదనసోదరులును
పందెంబులిటుగాకె । నారణ్యవాసములు ౨౬
తమరాజ్యభాగాల । తెగియాసవిడచి
విదురగురుకృపులు । భీష్మాదులైన ౨౭
పెద్దలకడమెఱిగె । పెదతండ్రిపోను
అడవులకేగంగ । నాజ్ఞలసేగర ౨౮
విదురుండువారల । ప్రీతితో నరసి
పలికెనుఝంకిలి । పటుషేపి మొదట ౨౯
ఆరణ్యభాగాల । కాగఁదుకుంతి
మాపూజలందుమ । మాయింటనుండు ౩౦
అన్నదమ్ముల్కలసియుండు । ఐక్యంబుతోడ
ధర్మార్థవిదితమూ । ద్రౌపదిగూడి ౩౧

శౌర్యసహాయుడై । ధైర్యంబుతోడ
కాననభూముల । గడపుకరండు ౫౨
వ్యాసాదిమునులచే । వరశిక్షనొంది
దైవమానుషశక్తి । దనరారుమీకు ౫౩
చూడ్కిసుందర్యాలుగాలి । చాలగాపృథివి
రక్షింపుచుండీరు । రక్తితోనపుడు ౫౪
అనివిదురుకడనుండెల్ప । సతిభక్తి మొక్క
తామేగిగంతట । తల్లిసన్నిధికి ౫౫
తనయులు తేవచ్చి తనకాళ్ళకెరగ
కడుదుఃఖమునకుంతి । కళవళపడుచు ౫౬
నాచిన్నసుతులార । నాయన్నలార
జూదానమీకట్టి । చుమ్మెర్లునచ్చె ౫౭
రాజభోగమువీడి । రాజ్యంబువీడి
కానలనుండురె । కడుదీనవృత్తి ౫౮
నారచీరలగట్టి । నగలను యొలిచి
కాయగనురతో । కడుపులునింపి ౫౯
బ్రహ్మచర్యముబూని । వనములదిరుగ
సుతులారమిమ్మెట్లు । చూచిసైరింతు ౬౦
వేవేలవిధముల । వేల్పులగొలిచి
మిగులసంతోషాన । మిముగన్ననాడు ౬౧
పుణ్యభాగ్యాలంచు । పొంగితికాని
యెరయ లేనైతిమా । యడవికష్టాలు ౬౨

ఎంతటిపుణ్యుఁడో । తొలుతమీమామయయ్యా
మీబాధలరయక । మృతిఁజెందెముందె ౬౩
పతితోఁడదివికేఁగి । పడతియౌమాద్రి
నుతులబాధలఁగన్క । సుభగురాలయ్యె ౬౪
కన్ననుతులపాట్లు । గాంచఁగనేమొ
దీర్ఘాయువిడెనాకు । దిట్టరిబ్రహ్మ ౬౫
ధార్తరాష్ట్రులుకడు । దౌష్ట్యంపుబుద్ధి
ధర్మమార్గముదప్పి । దయలేకనిట్లు ౬౬
వంచనచేసిరో । వనములకంప
బాహుబలాఢ్యులు । బహుధర్మవిధులు ౬౭
విదురగురుకృపయు । భీష్మాదిఘనులు
పాడియొహర్షింప । వారింపకుండ ౬౮
ద్వారకాపురినాథ । దైత్యసంహార
నీపాదభక్తుల । నిర్మలమతుల ౬౯
నీముద్దుమఱదుల । నిప్పాండుసుతుల
కరుణాకరాతగవె ॥ కావకయుంట ౭౦
నాచిన్నిసహదేవ । నాకన్నతండ్రి
అరుగుదేనీవును । నడవులదిరుగ ౭౦
నీవెక్కడున్నను । నిజమునీయన్న
లందఱున్నట్టులే । హర్షింతుమదిని ౭౧
అనియిట్లుపొక్కుచు । నతివయౌకుంతి
పాంచాలిగాంచియో । బాష్పంబులురల ౭౨

పుట్టినయిల్లును । మెట్టినాయిల్లు
పావనంబాయెను । పడతినీవల్ల ౨౩
పతులనుగూడియో । వనములకేగు
భాగ్యంబుగంటివి । భామరోనీవు ౨౪
యుపచారములువారికి । యొప్పుతోజేసి
ఆకలిదప్పుల । సరసిసేవించి ౨౫
కడుఘోరమృగములు । కలయువ్వనాల
కడుసాహసికులైన । కాంతులేవురను ౨౬
నాకుమాటలుగజూచి । నాతిరోనీవు
కంటికిరెప్పవై కాచుకగమ్మ ౨౭
కాననబాధల । కడుసైపలేక
భీమువిజయులేమి । పలికినపుడుగో ౨౮
కవలలుయెంతటి । ఘాతజేతురో
ధర్మజుడేమని । తలచునోమదిని ౨౯
మదిగమనించుచు । మానినినీవు
ధైర్యంబువారికి । తగజెప్పుచుండు ౩౦
కాననకష్టాలు । గడచినవెనుక
కాంతనాకౌమరుల । కంటారజూపి ౩౧
నాదీవనలబొంది । నాతిరోపిదప
నిండారుసిరులను । నీవొందుమమ్మ ౩౨
అనికౌగలించెను । నతివయాకుంతి
కోడల్నియెంతయు । కూర్మిమీరంగ ౩౩

2

అత్తయాంకోడలి । నటుకౌఁగలింప
ఇద్దరికన్నీళ్లు । యేకమైపాఱె ౮౪
ఆతీరుజూచియో । అటనున్నవారు
కన్నీరునించిరి । కడుదుఃఖమునను ౮౫
దుఃఖమ్ముయొకకొంత । తొలఁగినవెనుక
కన్నీరుతుడుచుక । కాంతయాకుంతి ౮౬
కోడలికొడుకుల । కోరిదీవించి
వీడ్కొల్పితానిల్చె । విదురునియింట ౮౭
ధర్మజువెనువెంట । తమ్ములుయేఁగ
వారికివెనువెంట । వనితపాంచాలి ౮౮
తలవిరఁబోసుక । తలవంచియేఁగ
తగవారివెనుకనే । ధౌమ్యుండుయేఁగ ౮౯
అశుభంబు తమకని । యాత్మలోఁదలఁచి
కడుదుఃఖమందిరి । కౌరవాంగనలు ౯౦
అన్నవెనుకనేఁగు । మనుజులందారు
పంతాలుఘనముగ పల్కిరీయిట్లు ౯౧
దుర్యోధనాదుల । ద్రుంతుయుద్ధాన
అనుచుభీముడుపల్కె । పతిభీకరముగ ౯౨
కర్ణుజంపుదునంచు । గాండీవిపల్కె
శకునిజంపకవలు । శపథంబులనిరి ౯౩
పాండుతనయులిట్లు । ప్రతినలబట్టి
వేవేలవిప్రులు । వెనువెంటనడువ ౯౪

పురజనులెల్లను । పొక్కుచునుండ
తమమాయాయుధములతో । తరలిరివనికి ౯౫
పాండవులీరీతి । వనములకరుగ
దుర్నిమిత్తంబులు । తోచెనీరీతి ౯౬
నక్కలుకూసెను । నగరియంతటను
పసుగులురాలెను । భీకరమొప్ప ౯౭
భూరిభయమునను । భూమికంపించె
కాకఘూకంబులు । కడుఘోషపెట్టె ౯౮
పసునార్గనయోట । జనులఘోరమైన
కౌరవకాంతలు । కదనంబుజనగ ౯౯
అందునాంసునతుల । కబ్బునుజయము
కదనాశజస్తుగ । కౌరవులెల్ల ౧౦౦
అనుచునాగదుదాదె । సందడులవిగ
ధృతరాష్ట్రుడదివిని । ధృతిసెడిమదిని ౧౦౦
కడుభీతినడలుచు । కలవరపడుచు
కౌంతేయులడెస్సల । కనగినవిధము ౧౦౨
కనుగొనసమనను । కడుశోకకలుగ
విదురునిరావించి । వివరింపుమనెను ౧౦౩
విజ్ఞానవిదుడైన । విదురుండుయుంత
వివరించెనన్నియు । విధమెల్లనిట్లు ౧౦౪
తనమోమువస్త్రాన । తగగప్పుకొనియు
ధర్మజుడేగెను । తెలపచివనికి ౧౦౫

బాహులరెండింటి । బహువిస్తరించి
భీతావహంబుగా । భీముండు యేగె ౧౦౬
ఇసుకనుపిడికిళ్ళ । విసరుచువేగ
అర్జునుడేగెను । నడవికివినుము ౧౦౭
మిగుల పెంధూళిని । మేనునబూసి
సుకుమారతనుడైన । నకులుండు చనియె ౧౦౮
సహదేవుడడవికి । చనెతలవంచి
పీడినకొప్పుతో । వెడలెపాంచాలి ౧౦౯
సామవేదంబును । జదువుచు వెనుక
ధౌమ్యుండుయేగెను । తగవారితోడ ౧౧౦
కాంతేయులట్లెగ । కారణంబేమి?
అనియడ్డెధృతరాష్ట్రు । డప్పుడావిదురు ౧౧౧
తనచూపులోకంబు । దహియించుననుచు
తలవంచియట్లెగె । ధర్మాత్మజుండు ౧౧౨
బాహుబలంబనిక । బ్రకటింతునంచు
భీముండుబాహుల । విస్తరించేగె ౧౧౩
ఇసుముచల్లినట్లు । యేతుబాణాల
నని చెల్పనట్లెగె । నర్జునుండరయ ౧౧౪
అందమౌతన మేను । నగుపడకుండ
నకులుడారీతిని । నరిగెనువనికి ౧౧౫
తనదుఃఖవదనంబు । తగగాంచుజనుల
కెగ్గనిసహదేవు । డేగెనారీతి ౧౧౬

కౌరవులనిలోన । కాలంబు సేయ
వారిపత్న్యాలెల్లు । వగచేదరనగ ౧౧౭
తడిసినవలువతో । తలవిరబోసి
ద్రౌపదియారీతి । తగనేగియుండె ౧౧౮
భారతయుద్ధాన । పరమపదించు
వీరులపరలోక । విధులను దెల్ప ౧౧౯
సామవేదంబును । చదువుచుటెల్లు
ధౌమ్యుడారీతిని । తా వెళ్ళియుండె ౧౨౦
ఇప్పటికైనను । నిభపురనాథ
వారినిరప్పించి । వసుధరంజిల్ల ౧౨౧
వారిరాజ్యంబును । వారికీయంగ
యొగ్గాను లేకున్న । లగ్గుతెప్పదు ౧౨౨
విదురుడీరీతిని । వివరింపమాదని
ధృతరాష్ట్రుడంతయు । తేకువసేడి ౧౨౩
యతిదుఃఖమునమద । పడలుచుండియును
పుత్రమోహముచేత । పోలివొంపబుద్ధి ౧౨౪
పాండవేయులవన । వాసంబునుండె
క్రమ్మరింపకమానె । కల్మషుండగుచు ౧౨౫
యెట్టివారికైన । నిపృధ్వియందు
కాలకర్మవశాన । కాదనతరము ౧౨౬
పాపదుర్వృత్తంబున । పగతురచేత
యటుభంగమందిన । యాపాండుసుతులు ౧౨౭

వైభవచ్యుతులయి । వనవాసములనుండ
వారినిగనవచ్చె । వాసుదేవుండు ౧౨౮
రమణిసత్యనుగూడి । రథముపై నెక్కి
తమిగానవచ్చిన । దైత్యారిగాంచి ౧౨౯
కడునెయ్యమడరగా । కౌంతేయులంత
అర్ఘ్యపాద్యంబుల । నతనిపూజించి ౧౩౦
యుచితాసనంబున । నొప్పంగనునిచి
విప్రోత్తములతోను । వినయమొప్పార ౧౩౧
అతనిఁబరివేష్టించి । యతిభక్తినుండె
వనవాసబాధల । వసివాఁడియున్న ౧౩౨
మఱఁదులతోనుంబు । మాధవుండెఱిఁగి
పాంచాలిఁగాంచియో । పడతుకసిరిని ౧౩౩
ధార్తరాష్ట్రులపైన । దౌష్ట్యంబునల్ల
చెల్లెలానీకట్టె । చిక్కులువచ్చె ౧౩౪
కడుసుకుమారివై । గ్రాలెదునీవు
కానసవాసంబు । కల్లగాఁగటకట ౧౩౫
మిముమోసపుచ్చియో । మీలక్ష్మినాడ్చి
సిరిగట్టికట్టాలు । నెఱిగూర్చునట్టి ౧౩౬
ధార్తరాష్ట్రులుతమ । దౌష్ట్యంపుబలము
అనుభవించెదరమ్మ । యతిశీఘ్రమునను ౧౩౭
అనిమాధవుండాడ । స్నుషపాంచాలి
గతభంగపాటులు । మఱియెదురోప ౧౩౮

పటుదుఃఖమొందుచు । సద్భక్తులుగాంచి
కరములుజోడించి । కడుభక్తిమెఱయ ౧౩౯
ద్వారకాపురినాథ । దైత్యసంహార
ఖలబాధభవదాప । కలిగిసత్స్వామి ౧౪౦
సర్వవ్యాపకివీవు । సర్వమయుడవు
సర్వదర్శనుడవు । సర్వనియతవు ౧౪౧
నీవెఱుగనిదద్ది । నిఖిలలోకముల
అయినను తెలిపేను । అన్నగోవినుమి ౧౪౨
ద్రుపదమహీపతి । సుహితనై బుట్టి
కుంతీమహాదేవి । కోడలనబడి ౧౪౩
నిరుపమవిక్రమా । న్వితులయి వెలయు
పాండుతనూజుల । పత్నినైబరగి ౧౪౪
విక్రమశాలినా । విఖ్యాతిగన్న
అన్నదృష్టద్యుమ్ను । ననుజాతనయ్యు ౧౪౫
నిఖిలలోకంబుల । నిండారుభక్తి
పూజనీయుండవై । పొలుపొందునీకు ౧౪౬
కడుగూర్చుచెల్లినా । ఘనతనుబొంది
పాపకర్ములచేత । భంగంబునడితి ౧౪౭
నిజసతికొప్పును । నిండుకొలువున
పాపాత్ముడారీతి । పట్టీడ్చుచుండ ౧౪౮
అసహాయశూరులు । నభిమానధనులు
శరణన్నవారిని । కరుణరక్షించు ౧౪౯

క్షత్రియపుత్రులు । శౌర్యకలితులు
పల్లెత్తరైరిగా । పాండునందనులు ౧౫౦
భీముబాహుబలము । విజయువిల్విద్య
కొఱగాకపోయెను । కోమలింగాన ౧౫౧
విదురగురుకృపయా । భీష్మాదిఘనులు
కండ్లారజూచుచు । కాదనరైరి ౧౫౨
అన్నలుదమ్ములు । సఖలబంధువులు
పతులునుపుత్రులు । పరివారజనము ౧౫౩
అందఱుండియుకృష్ణ । యాకష్టవేళ
నాకుతోడైరిగా । నాడునెవ్వారు ౧౫౪
అవమానదుఃఖాన । నల్గేడ్చునన్ను
కనుగొనికడునవ్వె । కర్ణుండుసభను ౧౫౫
దుశ్శాసనునిచైన । దుశ్చేష్టకన్న
కర్ణునినవ్వుమది । కాల్చుచుండెను ౧౫౬
ఒకనాటిబాధలా । యొకనాటిసొదల
కౌరవబాధలు । కలకాలమాయె ౧౫౭
పాములుగఱిపించి । పవనాత్మజునకు
విషమునుబెట్టిరి । విడిచిరిగంగ ౧౫౮
కాశికిబంపియు । కాల్చదలచిరి
మాయజూదంబున । మానినిబట్టి ౧౫౯
అవమానమొనరించు । టదిచాలకిపుడు
అపహరించిరిపుడు । నఖిలరాజ్యంబు ౧౬౦

తనుకిట్లుయెగ్గులు । తగవారుసేయు
అన్నిటికోర్చుచు । సకలభంగి ౧౬౧
యున్నట్టిభర్తలు । యువిదబన్నంబు
శాపంగగలరెల్ల । పరమాత్మచెప్పుము ౧౬౨
అనియిట్లుపాంచాలి । యతిదుఃఖపడుచు
శ్రీకృష్ణమూర్తికి । చెప్పెభంగంబు ౧౬౩
బాష్పాంబుధారల । పైజెల్లదడియ
కన్నులచేతుల । కడునొత్తుకొనుచు ౧౬౪
వాపోవుచున్నట్టి । వనితనుగాంచి
కంసమర్దనుడుతా । కడుజాలిబొంది ౧౬౫
శోకంబునుడుగుము । సోదరీనీవు
నిరుపమవిక్రమా । న్వితులునీపతులు ౧౬౬
ధర్మబద్ధతనప్డు । తలంగిరికాని
నినుభంగపఱచిన । నిర్దయాత్ములను ౧౬౭
నానసహాయంబున । నవలీలగొట్టి
సేటుసేయకపోరు । నిజమూజెలోన ౧౬౮
యువిదనిట్లూకృష్ణు । డోదార్చుచుండ
మహితమార్కండేయ । మౌనీంద్రుడటకు ౧౬౯
వాసుదేవునిమాటె । పాండవేయులను
కరమాదరంబున । గాంచంగవచ్చె ౧౭౦
అమ్మౌనిచంద్రున । కర్ఘ్యపాద్యములు
భక్తినిపాండవు । ల్పచరించుచుండ ౧౭౧

సత్యనుద్రౌపదియును | సఖియపాంచాలి
పర్ణశాలాంజేరి | పరమాదరమున ౧౭౨
వివిధసల్లాపాల | వెలయుచునుండ
పాంచాలితోసత్య | పల్కెనీరీతి ౧౭౩
పదివేనాళ్లకశంక | మదియందుగలిగె
అదియేమియంటేని | యతివరో వినుము ౧౭౪
నీప్రియభర్తల | సిపాండుసుతుల
వదలకగొల్తువు | పదివేసివేల్పు ౧౭౫
ఒకరికంటెనొకరు | యువిదనీయందు
అనురక్తులైయుంట | యక్కజంబయ్యె ౧౭౬
మంత్రాలవల్లనా | మందులవలన
వ్రతములవల్లనా | నరవిలాసమున ౧౭౭
పల్కులువల్లనా | పాండిత్యమునను
ఏవిధినీకబ్బె | యింతభాగ్యంబు ౧౭౮
నేనునీవల్లను | నిదియెల్లయెఱిగి
శ్రీకృష్ణువశగతు | జేసికోనెదను ౧౭౯
సత్యతానిట్లన | సఖియపాంచాలి
కించుకకోపంబు | యెదయందుగల్గ ౧౮౦
మందహాసంబున | మదికోపమడచి
మాధవుసతితోడ | మఱియిట్లుబల్కె ౧౮౧
ననుచెడుస్త్రీవలె | నాతిరోదలచి
యిట్లాడదగునమ్మ | యింతిరోనీకు ౧౮౨

పదియనీపల్కుల । పదుసనుజూడ
పరమాత్మునకృష్ణుని । భార్యగాదగవు ౧౧౩
మాయస్మునిన్నేలు । మంచివాడనుటు
వేఱొకదైవసదో । వెలదియేమానో ౧౧౪
అనియిట్లుసత్యను । సుపహాస్యమాడి
మఱియిట్లుబల్కును । మగువపాంచాలి ౧౧౫
మంత్రతంత్రంబుల । మగలనుసతులు
వశమొనర్చుకొనుట । పట్టదిసుమ్ము ౧౧౬
సతియిట్టిదుష్కర్మ । సల్పినమొదల
కలహార్మునశించుచు । కాంతునిమదిని ౧౧౭
మగువను నమ్మని । మదిరాక్షిపాత్రు
గాముతోఁబాత్తుగా । ప్రాణేశుడెంచు ౧౧౮
మందులకుమగలు । మనవశమైన
పతిభక్తిధర్మంబు । పడతికింకేల ౧౧౯
అవివేకమువలన । నతివలుచేయు
వశ్యౌషధంబులు । పనితరోవినుము ౧౨౦
చెవుడుమూగతనము । చీకుజడతయు
ప్రాణహానియుచాల । పతులనుగలుగు ౧౨౧
కానపతులమొడ । కినుకపుచేత
యేయింతిసేయునో । నాయింతివినుమా ౧౨౨
ఇహమునసత్కీర్తి । నంతియుబొంది
పరమునబహునిధి । నియమంబులొందు ౧౨౩

కావున నెపుడిట్టి । కైతవ సక్రియలు
కావింపరాదమ్మ । కాంత తాపతికి ౧౯౪
పతిచిత్తమెఱిగియో । సతి వర్తింప
సతికి తసంతసె । సమకూరు శుభము ౧౯౫
పతులేపురను రాగ । భరితులై యుండు
కారణంబెఱిగింతు । కాంత రో వినుము ౧౯౬
పతులాత్మ వేరొక్క । సతిగూడ కోర
కోపంబు జెందను । కోమలి నేను ౧౯౭
భక్తితో వారికి । బరిచర్య జేతు
నప్రమత్తనగుచు । నన్ని వేళలను ౧౯౮
మనసున నొకరీతి । మాటలొకరీతి
చేతలొకరీతిగా । చేయనే నెపుడు ౧౯౯
అకలంక చిత్తనై । యన్ని పనులను
నియమిత వేళల । నేదీర్చుచుండు ౨౦౦
దేవాత్ముడయిన । దివ్యరూపైన
పరపురుషుని గడ్డి । పఱకగా జూతు ౨౦౧
స్నానభోజన సమితి । శయనాదివిధుల
పతులకు ముందెప్డు । వదిననే జేయ ౨౦౨
పతులు రాగనె వారికి । వలసిన పనుల
నితరుల బంపక । నేనెగావింతు ౨౦౩
మజ్జన భోజన । మర్యాదలెల్ల
నియమితంబుగ నేనె । నేర్పుతో జేతు ౨౦౪

భర్తలధనధాన్య । భాగ్యంబులెల్ల
వ్యర్థవ్యయము సేయ । వదినె నేనోర్వ ౨౦౫
గృహమైన పెరడైన । గృహపాత్రలైన
యశుచియై యుండుట । కంగీకరింప ౨౦౬
చెడుయువిదలతోడ । చెలిమితోనుంట
కయ్యంబులాడుట । కడుకోపపడుట. ౨౦౭
వాకిట మెలగుట । పకపకానగుట
నాకుగానిపనుమ్మ । నాతిరో వినుము ౨౦౮
పరదేశవాసులై । పతులుండి రేని
సౌగంధవస్తుల । చక్కనిపువ్వుల ౨౦౯
దివ్యంపువలువల । భవ్యంపునగల
నేదాల్పకుందును । నెలతరో యపుడు ౨౧౦
మాయత్తకుంతికి । మదిహర్ష మొదవ
మజ్జనభోజన । మర్యాదలెల్ల ౨౧౧
నేనెయామెకు జేతు । నేర్పునమతియు
ఆమెయాజ్ఞ కునదా । యతిగడ్వకుందు ౨౧౨
పాండవాగ్రజుపంక్తి । పసిడికంచాల
పదివేలయతులునె । న్మిదివేలవిప్రు ౨౧౩
లనుదినంబును వేడ్క । నారగించేరు
వారికివలసిన । వసతులనెల్ల ౨౧౪
నేనెగావింతును । నిండారుభక్తి
తిరుణాలునూర్వేలు ధర్మజునగరి
పాత్రహస్తులగుచు । బవలును రేయి ౨౧౫

అభ్యాగతజనుల । కన్నంబులిడగ
యెదుటజూచుచునుందుర్రి । యింపారువేడ్క ౨౧౬
పదివేలవిధముల । పరికింతువారి
యేరీతినుందురో । యేమి సేయుదురో ౨౧౭
నూర్వేలహయములు । నూర్వేలకరులు
ధర్మజునగరిని । పసరారుచుండు ౨౧౮
వానిపోషణకేమి । వలయునోవాని
నిడువారినియమింతు । నేననిత్యంబు ౨౧౯
గొప్పభృత్యులుమున్న । గొల్లలబోకి
వారిజీతము లేమ । పసగ గానవసి ౨౨౦
జాగు సేయక వారి । జాగ్రత్తతోడ
నేనెయొసగుచుందు । నెలనెలతుదిని ౨౨౧
పాండవాగ్రజునకు । భాండారమందు
రత్నస్వర్ణాదులు । రాజిల్లు నెంత ౨౨౨
నిత్యవ్యయంబెంత । నిలువయెంతంత
నేనెఱుంగక లేదు । నిజముగావచిన ౨౨౩
అతిథియభ్యాగతి । యతిపరివ్రాజ
దేవదేశికవిప్ర । దివ్యార్చనంబు ౨౨౪
లేపార్థుజేయుము । నింపారువేడ్క
భయభక్తులనుగల్గి । బహుకాల్మినందు ౨౨౫
మెత్తురివారని । మెలతనాపతులు
నిశ్చయంబుగవారి । నెప్పుడుజూడ ౨౨౬

కుపితాత్ములై రేని । కుంతీతనయులు
అహిసమానులటంచు । నడలుచునుందు ౨౨౭
మృదులంబుగానిట్లు । మెలగుచునుంట
పావనకీర్తులౌ । పాండునందనులు ౨౨౮
నిజకుటుంబభరము । నిట్లునాకొసగి
తామునిశ్చింతులై । తగువేడ్కనుండ్రు ౨౨౯
ఇమ్మహాభారంబు । నిట్లుదాల్చుటను
వేగుబోకనె లేచి । వెలది నేనున్న ౨౩౦
రవ్వంత సేపైన । రమణిరో నాకు
తీరికగల్గదు । తిండినిద్రలకు ౨౩౧
ఇటు సేయుటను జేసి । యింతిరో వినుము
సతులు నాపై ప్రేమ । పాటింత్రుగాని ౨౩౨
వదినె నీవడిగిన । వశ్యౌషధములు
మంత్రతంత్రాదులు । మఱి నే నెఱుంగ ౨౩౩
పాండవసతియిట్లు । పల్కగా సత్య
సిగ్గును తాజెంది । శిరమునువంచి ౨౩౪
తనతప్పునెఱుగుట । తడబడమాట
పాంచాలితోడను । పల్కె నీరీతి ౨౩౫
నీమహామహిమంబు । నెఱుగకవదినె
పలికితి నేనిట్లు । పాపంపునుడులు ౨౩౬
నవ్వులమాటగా । నాతినీ వెంచి
సైరింపునాతప్పు । సస్నేహబుద్ధి ౨౩౭

ఆపల్కులాలించి । యుతినపాంచాలి
చిఱునవ్వుతోననె । శ్రీకృష్ణుసతికి ౨౩౮
పతిమదివశమగు । భవ్యమార్గాలు
నాలుగుగలవవి । నాతిరోవినుము ౨౩౯
పతికంటెదైవంబు । సతికెందులేదు
పతికరుణించుటే । సతికిభాగ్యంబు ౨౪౦
ధనధాన్యసంపత్తి । తగుగౌరవంబు
అంబరాభరణాది । యాఢ్యవస్తువులు ౨౪౧
సంతానలాభంబు । సద్గతియశము
భర్తయిష్టుండైన । భామకుగల్గు ౨౪౨
యెంతవారికినైన । నీపృథ్వియందు
కష్టపడకనెప్డు । కలుగదుసుఖము ౨౪౩
కానకాంతునిగొల్చి । కాంతలుభక్తి
ధర్మసుఖాదులు । తగపొందలెన్న ౨౪౪
నిర్మలమతితోడ । నిత్యంబునీవు
భయమునుప్రేమంబు । బహుభక్తిగల్గి ౨౪౫
ప్రీతిజూపితిమేని । విభుడేతసంత
నిండారుమక్కున । నీవెంటదగులు ౨౪౬
మాయన్నకృష్ణుండు । మగువరోసీదు
మందిరంబేతేర । మన్ననతోడ ౨౪౭
సంభ్రమమునలేచి । సంప్రీతినెఱపు
సంపకునొరులను । బతిసేవసేయు ౨౪౮

మక్కువనీతోడ | మాధవుండన్న
రాహాస్యమేరితో | గపుణి తెలుపకు — ౨౪౯
నీపతికెవ్వారు | నటిగూర్చువారొ
వారినిసెప్పుము | వనితమన్నించు — ౨౫౦
నీకంతెహాంతులై న | నెలతరోజలచు
నీభర్తలగువారు | నీకిట్లొయుందు — ౨౫౧
ఆలుమగలపొత్తు | యొకటివరో వినుము
సౌఖ్యంబుచేకూర్చు | సంసారమందు — ౨౫౨
పద్ద్యావన్నుపాయము | భవదీయసుతుల
పాత్తుకన్నైనను | పొలతిరో సేవ్య — ౨౫౩
యేకాంతసంబుల | గేమకాంతిమూగను
కూర్చుండెయుండుట | కాంపెదుసుమ్మ — ౨౫౪
అకలంకచిత్తులు | యాతిగాతపతులు
కులసతులైనట్టి | కొమ్మలతోడ — ౨౫౫
స్నేహంబుసేయుము | చేడెరో మఱియు
నడుసతులాపొందు | సేయకుమెపుడు — ౨౫౬
ఇదిసౌఖ్యమూలము | యిదిపుణ్యహేతు
విదికీర్తిదాయకం | బింతికివినుము — ౨౫౭
యూరీతివర్తించు | నింతులకెల్ల
సకలశుభంబులు | సమకూరుసుమ్మ — ౨౫౮
అనికృష్ణపల్కగా | నానందమంది
సత్యతాపాంచాలి | సంస్తుతిజేసి — ౨౫౯

నదినెనీసద్ధర్మ । వాక్కులవినగ
చెవ్వలెంతపుణ్యంబు । చేసెనో నేను ౨౬౦
నీధర్మబుద్ధికి । నెలత మెచ్చి
నిండారుసుఖములు । నీకుండుగాక ౨౬౧
నిను భంగపుచ్చిన । నిర్దయుత్వేగ
తప్పక పొందెదు । తమచేతిఫలము ౨౬౨
అవిచారచిత్తనై యతివనోయుండు
అనియిట్లుసత్యాత్మ । నను చూచినంత ౨౬౩
ద్వారకాపురికిని । తరలిపోవంగ
మనసుననూహించి । మధుసూదనుండు ౨౬౪
రథమునురావించి । రమణిఁగొంపోవ
ఆయత్తుడై వేగ । యరుదెంచెనంత ౨౬౫
నిజసతిగర్వంబు । నెఱిదూలునట్లు
పాంచాలియాడిన । పల్కులవిధము ౨౬౬
సర్వజ్ఞుడగుటను । స్వాంతాననెఱిఁగి
నగుపకునవ్వను । మాధవుండపుడు ౨౬౭
తనపతినవ్వను । తానెఱ్గిసత్య
సిగ్గునతలవంచి । చిఱునవ్వునవ్వె ౨౬౮
పాండవదేవిని । వైకుంఠుదేవి
కౌగిటఁజేర్చియు । కరమాదరమున ౨౬౯
ఆమెపుత్రులక్షేమ । మారసిచెప్పి
వీడ్కొని తేరెక్కి । విభునితోనంత ౨౭౦

భవ్యకీర్తిమంతుడైన । భావదేవుండు
భక్తసేవితుండౌచు । పరగ జెలువొందు ౨౭౧
భవ్యశోభితమైన । భాగ్యపట్టపురిని
నిరుపమంబైన పోల్చు । నియ్యోగిశాఖ ౨౭౨
నరపాలపర్తిసా । న్వయాంబుధిబుట్టి
కనుపర్తివంశంబు । ఘనముగా నొప్పి ౨౭౩
ఇరుదెసబంధులు । నెలమినిజూడ
వరలక్ష్మియనపేర । వరలెడుసాధ్వి ౨౭౪
అక్షయసంవత్సర । మాషాఢమాసు
ఆదిపక్షంబున । కలచతుర్దశిని ౨౭౫
స్థిరవారమునభువి । స్థిరముగా వెలయు
న్వాసేదానీపాట । వనితలకారకు ౨౭౬
కూపాటభక్తితో । గాంతుతెన్నాగి
పాడినవిన్నాను । పరమాదరముగ ౨౭౭
శిష్టరక్షకుడైన । చిన్నికృష్ణుండు
ఆపదవేళల । సంప్రీతిమైబ్రోచి ౨౭౮
సకలసంపదలిచ్చి । సౌభాగ్యమిచ్చి
సద్గుణంబులనిచ్చి । సౌఖ్యంబుగూర్చు ౨౭౯
మాతల్లితోబాటు । మముబెంచినట్టి
మానవతివివేక । మాపెద్దతల్లి ౨౮౦
ఘనతుర్లపాటివం । శకటసుబ్బమాంబ
కర్పించెనీపాట । నతిభక్తితోడ ౨౮౧

సంపూర్ణము.

# వసుమతి.

(గ్రంథకర్త్రి) శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు

వసుమతి సాంఘిక, సాంసారి కానర్థములను వివరించు చక్కని సాంఘికనవల. ఆంధ్రయువతుల క్షమాసంపత్తిని పత్యనురాగమును వెల్లడించుటలో దీనికి తుల్యమగు నవల యాంధ్రభాషయందు లేదు. విద్యాధికులచే ప్రశంసింపబడి, టెక్స్టుబుక్కు కమిటీవారిచే సర్ఫ్రూవుడు చేయబడి, యున్నత పాఠశాలలలో పఠనీయగ్రంథముగా నిర్ణయింపబడుచున్నది. పాషాణ హృదయులనుసైతము కరగించు వసుమతి కష్టగాథ నాంధ్ర స్త్రీ పురుషులెల్లరు తప్పక చదివి సానుభూతిని జూపు వారుగాక, డిమ్మీసైజు 169 పుటలు వెల రు. 1—0—0.

విలాసము, మేనేజరు, సరస్వతీప్రెస్, గుంటూరు.

# మావద్దలభించుగ్రంథములు.

---:o:---

వసుమతి.

సత్యాద్రౌపదిసంవాదము:—స్త్రీలకత్యంతనీతిప్రబోధకరమగు చక్కనిపాట. వెల 0—2—0.

ద్రౌపదీవస్త్రసంరక్షణము:—ఇదియు పైపాటవలెనే స్త్రీలకత్యావశ్యకమైనది. వెల 0—2—0.

ఉత్తమవివాహము:—సద్వివాహమున కుండవలసినలక్షణము లిందు తెలుపబడినవి. వెల 0—1—0.

బ్రాహ్మమతము:—బ్రాహ్మసమాజముయొక్క మతసాంఘికాదర్శములెల్ల నిందువివరింపబడినవి. వెల 0—8—0

గౌతమబుద్ధుడు:—బుద్ధునిజీవితము పటముగలదు.

వెల 0—4—0.

మనశత్రువులు:—ఈ గ్రంథమందు చుట్ట సిగరెట్టు కల్లు మున్నగు శేషి దురభ్యాసములనుగురించి పాఠములుగా వ్రాయబడినవి. వెల 0—5—0.

మేనేజరు సరస్వతీప్రెస్,

గుంటూరు.